జాబ్ స్కిల్స్ 2024

కంపెనీ నుంచి ఆఫర్ లెటర్ అందుకుంటే చాలు, ఆపై దర్జాగా ఉద్యోగంలో చేరవచ్చునన్న రోజులు పోయాయి. ప్రాంగణ నియామకాల్లో ఎంపికవ్వడం ఒక ఎత్తయితే ఆఫర్ లెటర్‌ను అపాయింట్‌మెంట్ ఆర్డర్‌గా మార్చుకునేందుకు మరో ఆర్నెల్లో, ఏడాది పాటో శ్రమించాలనేది వాస్తవం. దీన్ని గుర్తించిన అభ్యర్థులు అందుకు కావలసిన నైపుణ్యాలపై దృష్టి పెడుతున్నారు. అంతిమ విజయం సాధిస్తున్నారు!

ఆచితూచి ఎంపికలు

ఎడాపెడా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ దశ ముగిసి ఆచితూచి ప్రాంగణ ఎంపికలు జరిగే కాలంలోకి వచ్చేశాం. వధూవరుల ఎంపికకు తల్లిదండ్రులు సకల జాగ్రత్తలు తీసుకునేట్టు.. ప్రస్తుతం ఐటీ ఇతర రంగాల కంపెనీలు అభ్యర్థుల ఎంపికలో చాలా అప్రమత్తంగా ఉంటున్నాయి. ఇంకా చెప్పాలంటే క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఎంపికయినా కొంత వ్యవధి ఇచ్చి తమకు కావలసిన నైపుణ్యాల హారం వేసుకు వస్తేనే కంపెనీలు ద్వారాలు తెరుస్తున్నాయి. అంటే కంపెనీలకు కావలసింది గతంలో లాగా తలలు లెక్కించేందుకు పట్టి ఉద్యోగి కాదు, కంపెనీల తలరాత మార్చే గట్టి నైపుణ్యాలు కలవారే కావాలి!

ఆఫర్ - అపాయింట్‌మెంట్ల మధ్య ఏమేం నేర్చుకోవాలి?

కప్పుడు..ఐటీ కార్పొరేట్ కంపెనీలకు ఉద్యోగుల సంఖ్యా బలం అవసరంగా ఉండేది. ఒక కొత్త ప్రాజెక్టు తెచ్చుకోవాలంటే కంపెనీ చేతిలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన ఉద్యోగులు కాక అదనంగా తగినంతమంది ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారా? లేదా? అనేది ప్రాజెక్టు ఇవ్వబోయే కంపెనీ (క్లయింట్) వద్ద నిరూపించుకోవాల్సి వచ్చేది. అందుకే కంపెనీలు ఒకపక్క నూతన ప్రాజెక్టులు, కొత్త ఆదాయ అవకాశాల కోసం అన్వేషిస్తూనే మరోపక్క ఫ్రెషర్లను దొరికినవారిని దొరికినట్టు తీసుకునేవి. తమ ఉద్యోగుల జాబితా పొడవును పెంచుకుంటుండేవి. కొత్త ప్రాజెక్టు వచ్చేవరకు వారిని బెంచ్‌పై (పని లేకుండా ఖాళీగా) ఉంచేవి. ఇప్పుడా 'స్వర్ణ యుగం' ముగిసింది. పరిణామ క్రమంలో మార్కెట్ కొత్తరూపును సంతరించుకొని నైపుణ్య శకానికి నాంది పలికింది.

అగ్నిపరీక్షను దాటి రావాలని..

కనీస నైపుణ్యాలను పరిశీలించి ప్రాంగణ నియామకాలు చేసిన తర్వాత ఏం జరుగుతుంది? అప్పటివరకు ఉద్యోగార్థిగా ఉన్న విద్యార్థి తమ ఉద్యోగిగా మారాలంటే అందుకు అవసరమైన నైపుణ్యాలు ఆర్జించేందుకు కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. దానికి తగ్గట్టు మార్గాలు చూపుతున్నాయి. ఆఫర్ లెటరే అంతిమం అనుకోకుండా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకోవాలంటే నైపుణ్యాల అగ్నిపరీక్షను దాటి రావాలని కంపెనీలు నిర్దేశిస్తున్నాయి. అడుగుపెట్టగానే తాము అప్పగించే ప్రాజెక్టులో భాగస్వామిగా తొలిరోజు నుంచి ఇమిడిపోగల అభ్యర్థికే ప్యాకేజీ లెటర్ అందిస్తున్నాయి. ఈ స్కిల్స్ అలవర్చుకోలేని వారు ఎంతకాలం నిరీక్షించినా అపాయింట్‌మెంట్ ఆర్డరు అందుకోలేరు.

మూడు వ్యూహాలు

కంపెనీల స్థాయిని బట్టి ఆఫర్- అపాయింట్‌మెంట్ల మధ్యకాలంలో అభ్యర్థి దాటుకుంటూ రావల్సిన వారధిని నిర్మిస్తున్నాయి.

1 ఉత్పత్తి ఆధారిత సంస్థలు ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్ (పీపీఓ)లో భాగంగా ఇంటర్న్‌షిప్‌కు రమ్మంటున్నాయి. కంపెనీ స్థాయిని బట్టి నెలవారీ స్టైపెండ్‌ను అందిస్తూ ఆర్నెల్లో, ఏడాదో తమ కంపెనీ ప్రాజెక్టుల్లో పనిచేయమంటున్నాయి. అభ్యర్థి నైపుణ్యాలను అనుదినం పరిశీలిస్తున్నాయి. అంటే ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ప్రాజెక్టులో చేరిన వెంటనే కంపెనీకి కావలసిన సేవలు అందించేయాలని కోరుకోరు. కేవలం ప్రాజెక్టులో పనిచేసేందుకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించగలగడం.. క్రమేపీ ఆ స్కిల్‌ను నేర్చుకోవడంపై దృష్టి పెట్టడం, వేగంగా నేర్చుకొని ప్రాజెక్టు పని ప్రవంతిలో (వర్క్ స్ట్రీమ్) ఇమిడిపోవడాన్ని అభ్యర్థి నుంచి కంపెనీలు ఆశిస్తున్నాయి. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలన్న జిజ్ఞాస, వేగంగా నేర్చుకోవడం (అడాప్టబిలిటీ) అనే లక్షణాలను చూస్తున్నాయి.

2 సేవలు అందించే సంస్థలు మరోరకమైన వ్యూహాన్ని అనుసరిస్తున్నాయి. ఆఫర్ లెటర్ ఇచ్చాక ఆరు నెలల శిక్షణను అందిస్తున్నాయి. కంపెనీలోకి ప్రవేశించాక పనిచేయడానికి అవసరమైన స్కిల్స్ ప్యాకేజీని ఒక్కో నెల ఒక్కో మాడ్యూల్‌గా ఇస్తున్నాయి. శిక్షణలో భాగంగా ఆరునెలల పాటు ప్రతి నెలా ఇచ్చిన మాడ్యూల్‌ని విజయవంతంగా పూర్తిచేయాలి. కంపెనీ ప్రాజెక్టులకు అవసరమైన లాంగ్వేజ్‌లు, మెరుగుపరచుకోవాల్సిన కోడింగ్ నైపుణ్యాలతో పాటు అభ్యర్థి దృక్పథాన్ని నిర్దేశించే 'వ్యవహార శైలిలో సర్దుబాటు' (ఫ్లెక్సిబిలిటీ), బృందంలో ఇమిడిపోగల సరళత్వం, నేర్చుకోవడంపై గల ఆసక్తి, వేగంగా నేర్చుకోగలగడం, పనిలో సమస్యా పరిష్కార ధోరణిని కంపెనీలు ప్రతి నెలా పరిశీలిస్తుంటాయి. ఆరునెలల అగ్నిపరీక్షలో నిగ్గు తేలిన అభ్యర్థికే అపాయింట్‌మెంట్ లెటర్ వస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

3 తృతీయ శ్రేణి కంపెనీలు ఈ బాదర బందీ ఏమీ లేకుండా ఆఫర్ లెటర్‌తో పాటు తమకే నైపుణ్యాలు కావాలో చల్లగా చెప్పి అందుకు గడువు చెబుతాయి. ఆ తర్వాతనే టచ్‌లోకి రమ్మంటాయి. ఈలోపు జావా స్ప్రింగ్, పైతాన్‌లతో సహా 20 రకాల లాంగ్వేజ్‌ల్లో ఆ కంపెనీ వినియోగిస్తున్న లాంగ్వేజ్‌లో ప్రావీణ్యం సాధించమని కోరవచ్చు. కోడింగ్‌లో కొన్ని ప్రత్యేక నైపుణ్యాలను నేర్చుకోమనవచ్చు.

అందుకే కోడింగ్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థల పోటీలో ర్యాంకు సాధిస్తే ఈ మూడు శ్రేణుల కంపెనీలూ విలువనిస్తాయి. కోడ్ షెఫ్, హ్యాకర్ ర్యాంక్, టాప్ కోడర్, కోడ్‌విటా, స్పాన్ వంటి ప్రోగ్రామింగ్ ప్రమాణాలు సాధించిన ఉద్యోగార్థి నైపుణ్యాలను కంపెనీలు పరిగణనలోకి తీసుకుంటాయి.

మరికొన్ని మెలకువలు

శ్రేణి ఏదైనా ముందుగా మెచ్చిన కంపెనీలో నచ్చిన ఉద్యోగంలో ప్రవేశించాలని ఎవరికి మాత్రం ఉండదు? గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఒరాకిల్, కేపీఎంజీ, జెస్టమనీ, జె.పి. మోర్గాన్, జూమ్ వంటి కంపెనీల్లో చోటుకోసం ఎవరు మాత్రం ప్రయత్నించరు? అయితే టెక్నికల్ రౌండ్‌లో కానీ, హెచ్.ఆర్. రౌండ్‌లో కానీ అడిగిన ఏ సవాలుకైనా దీటుగా సమాధానం ఇవ్వగలిగే సాధన చేయాలి.

- డేటా స్ట్రక్చర్స్, అల్గారిదమ్స్‌లో ఎటువంటి సమస్య ఇచ్చినా పరిష్కరించుకోగల సామర్థ్యం అవసరం.
- ఇచ్చిన అంశాల కాంపోనెంట్స్ ద్వారా ఉన్నతస్థాయిలో సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.
- అభ్యర్థి తనకంటూ ప్రత్యేకత ఉండేలా చూసుకోవాలి. తనకు నిజమైన ఆసక్తిగల సాంకేతిక పరిజ్ఞానంలో లోతైన అవగాహన, దాని ఆధారంగా పనిచేయగల నైపుణ్యం సొంతం చేసుకోవాలి.
- ఆపరేటింగ్ సిస్టమ్, డి.బి.ఎం.ఎస్, కంప్యూటర్ నెట్‌వర్క్స్ వంటి సాంకేతిక విషయాలతో పాటు టీమ్ బిల్డింగ్, టీమ్ లీడింగ్, డెసిషన్ మేకింగ్ వంటి హెచ్.ఆర్. అంశాలపై ఇచ్చే సవాళ్లను ఎదుర్కొనగలిగేలా సన్నద్ధం కావాలి.

ఇంటర్న్‌షిప్ ద్వారా ఇంతింతై...

ఏదైనా కంపెనీ నుంచి ఆఫర్ లెటర్ ఉండి అదే కంపెనీలో ఇంటర్న్‌షిప్ అవకాశం ఉంటే ప్రస్తుత తరుణంలో దానికి మించింది లేదు. ఆఫర్ చేతిలో ఉన్నా లేకపోయినా ఇంటర్న్‌షిప్ అనేది ఉద్యోగ సాధనకు అక్కరకు వచ్చే మార్గం. క్యాంపస్‌లో ఉండగా అన్ని కంపెనీలకూ వినియోగపడే సాధారణ నైపుణ్యాలు నేర్చుకోవడం ఒక ఎత్తయితే, ప్రవేశించబోయే ఉద్యోగం డిమాండ్ చేసే నైపుణ్యాలు ముందే తెలుసుకొని వాటిని నేర్చుకునే అవకాశం ఉండటం వేరు.

▲ సరిగ్గా ఉద్యోగంలో చేరాక ఏ స్కిల్ సెట్ అవసరమో వాటినే ఇంటర్న్‌షిప్‌లో నేర్చుకునే వీలుంటుంది. ఉద్యోగంలో తప్పులు చేస్తే కంపెనీకి నష్టం వాటిల్లుతుంది. అదే ఇంటర్న్‌షిప్‌లో పొరపాట్లు దొర్లినా వెంటనే పర్యవేక్షకులు సరిదిద్దుతారు.

▲ కంపెనీలు సాధారణంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఎంపికయినవారిలో కొందరికి 8వ సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తున్నాయి. దీనివల్ల తాము చేయబోయే ఉద్యోగ నైపుణ్యాలను ముందే నేర్చుకునే వీలు దొరుకుతోంది.

▲ కొన్ని సంస్థలు ఆఫర్ లెటర్ ఇచ్చిన అభ్యర్థుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో నైపుణ్యాలు పెంచే కోర్సులను నిర్వహిస్తున్నాయి. ఎంపికైన అభ్యర్థులను ఈ కోర్సులు నేర్చుకోవాల్సిందిగా ప్రోత్సహిస్తున్నాయి. ఈ కోర్సుల్లో భాగంగా టెస్టులు నిర్వహిస్తుంటారు. వీటిలో అభ్యర్థులు సాధిస్తున్న స్కోరు ఆధారంగా వారి ప్రావీణ్యాలను అంచనా వేస్తుంటారు. అసలు వీటిలో పాల్గొనకుండా నిరాసక్తిగా ఉన్న అభ్యర్థులనూ కంపెనీ హెచ్.ఆర్. విభాగం ఒక కంట కనిపెడుతూనే ఉంటుంది.

▲ ఆఫర్ లెటర్ ఇచ్చిన కంపెనీ నుంచే ఇంటర్న్‌షిప్ రాని అభ్యర్థులు ఇంటర్న్‌శాల, లింక్డ్ ఇన్ లాంటి వేదికల్లో అవకాశాలను అన్వేషించవచ్చు.

– యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్

1. వేర్‌హౌస్ ఆపరేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 2
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, హిందీ, తెలుగు మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/52a40e

2. సీఈఓ అసిస్టెన్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 2
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/a67456

3. పెర్ఫార్మెన్స్ మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 3
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, గూగుల్ యాడ్‌వర్డ్స్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/fca005

4. ఎంబెడెడ్ సిస్టమ్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: అడ్వినో, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, పైతాన్, రాస్‌బెర్రీ పీఐ నైపుణ్యాలు
internshala.com/i/4193d2

ఇన్-స్టోర్ డెమాన్‌స్ట్రేషన్

సంస్థ: ట్రైనింగ్‌ఇన్‌బాక్స్ ఎడ్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రదేశం: చెన్నై, కోయంబత్తూర్, ఎరోడ్, నాగర్‌కోయిల్, దిండిగల్, హుబ్లీ, హైదరాబాద్, తిరుప్పుర్, విజయవాడ, సేలం, తూత్తుకుడి, తంబారం సానిటోరియం, తిరుచిరపల్లిలలో
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 2
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, సేల్స్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు
internshala.com/i/f59c75

ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్ రిప్రజెంటేషన్

సంస్థ: వియ్‌మేక్ స్కాలర్స్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 3
అర్హతలు: ఇంగ్లిష్ నైపుణ్యం
internshala.com/i/8ed851

ప్రైస్ ఎస్టిమేట్

సంస్థ: జీగ్లర్ ఏరోస్పేస్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎస్టిమేషన్, ఫైనాన్షియల్ లిటరసీ, మార్కెట్ అనాలిసిస్, మ్యాథమెటిక్స్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/6e785f

ఐఓఎస్ డెవలప్‌మెంట్

సంస్థ: 7 డాట్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ప్రై.లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: స్విఫ్ట్ నైపుణ్యం
internshala.com/i/00e79c

ఈ వయసులో సాధ్యమేనా?

బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదివాను. ఎంసీఏను దూరవిద్యలో పూర్తిచేశా. బోధన రంగంలో పనిచేసి ఈమధ్యే వదిలిపెట్టాను. కోడింగ్ అంటే ఆసక్తి లేదు. 43 ఏళ్ల ఈ వయసులో కెరియర్‌లో ఎలా విజయం సాధించాలి?
- డి.సుజాత

■ మీకు కోడింగ్ అంటే ఇష్టం లేదు కాబట్టి, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం పొందడం కష్టం. మీ వయసు ప్రకారం కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత లేదు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్స్ ఉద్యోగాలకు గరిష్ఠ వయసు తెలంగాణలో 44 సంవత్సరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 42 సంవత్సరాలుగా ఉంది. సామాజిక రిజర్వేషన్లు ఉన్నవారికి మరో ఐదేళ్ల సడలింపు ఉంటుంది. దివ్యాంగులకు పది సంవత్సరాల వెసులుబాటు ఉంటుంది.

ముందుగా మీకు కెరియర్‌లో విజయం పొందడం అనే విషయంపై స్పష్టత అవసరం. సాధారణంగా కెరియర్ నిర్ణయాలు వ్యక్తిగత ఆసక్తి, అభిరుచి, విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, వయసు, విషయ పరిజ్ఞానం, భావప్రకటన సామర్థ్యం, కుటుంబ సహకారం, ఆర్థిక స్థోమత లాంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి. మీ దృష్టిలో కెరియర్ అంటే ఉద్యోగమా? వ్యాపారమా? సామాజిక సేవా? దీనిపై స్పష్టత తెచ్చుకోండి. ఒకవేళ ఉద్యోగం అయితే, ప్రభుత్వ ఉద్యోగమా? ప్రైవేటుదా? ఈ వయసులో మీరు పోటీ పరీక్షలు రాయాలంటే, మీకంటే కనీసం 15 సంవత్సరాలు తక్కువ వయసు ఉన్న అభ్యర్థులతో పోటీ పడాల్సిఉంటుంది. ఏదైనా వ్యాపారం చేయాలంటే పెట్టుబడి కావాలి. మీరు ప్రస్తుతం నివసిస్తున్న ఊళ్లో ఎలాంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయో తెలుసుకొని, వాటిలో మీకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకోండి. ఆ రంగంలో ఉద్యోగ ప్రయత్నాలు చేయండి. మీకు ఆసక్తి ఉంటే, సైకాలజీలో పీజీ చేయండి. ఆపై కౌన్సెలింగ్‌లో డిప్లొమా చేసి, కౌన్సెలర్‌గా స్థిరపడొచ్చు. తక్కువ పెట్టుబడితో బేబీ కేర్ సెంటర్ కూడా ప్రారంభించవచ్చు. పట్టుదల, ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి ఉంటే ఎంచుకున్న కెరియర్‌లో వయసుతో సంబంధం లేకుండా రాణించవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఎన్‌టీపీసీలో అవకాశాలు

దరఖాస్తు చేయాలంటే.. బీఈ, బీటెక్ (ఎలక్ట్రికల్/ మెకానికల్ ఇంజినీరింగ్) 40 శాతం మార్కులతో పాసవ్వాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు పాసైతే సరిపోతుంది. పవర్ ప్లాంట్ నిర్వహణలో ఏడాది పని అనుభవం ఉండాలి. అభ్యర్థులను ముందుగా 3 ఏళ్ల కాలానికి ఎంపిక చేస్తారు. అభ్యర్థి పనితీరు, సంస్థ అవసరాలను బట్టి మరో 2 ఏళ్లపాటు పొడిగించే అవకాశం ఉంటుంది.

మొత్తం 223 ఉద్యోగాల్లో.. అన్‌రిజర్వ్‌డ్‌కు 98, ఈడబ్ల్యూఎస్‌లకు 22, ఓబీసీలకు 40, ఎస్సీలకు 39, ఎస్టీలకు 24 కేటాయించారు. దరఖాస్తు రుసుము రూ.300. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్, మహిళా అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరం లేదు.

08.02.2024 నాటికి అభ్యర్థుల వయసు 35 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో.. ఎస్సీ, ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు 10 ఏళ్లు, ఎక్స్ - సర్వీస్‌మెన్‌కు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సడలింపు ఉంటుంది.

నిర్ణీత వేతనం నెలకు రూ.55,000. హెచ్ఆర్ఏ/ కంపెనీ వసతి, రాత్రి విధుల అలవెన్సు, ఉద్యోగికి, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలూ వర్తిస్తాయి.

ఎంపిక: దరఖాస్తుల స్క్రీనింగ్, షార్ట్‌లిస్టింగ్, సెలక్షన్ టెస్ట్, ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
● ఇంటర్వ్యూ సమయంలో ధ్రువపత్రాలను పరిశీలిస్తారు.
● ఎంపికైన అభ్యర్థులకు ఎన్‌టీపీసీకి చెందిన ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షకు ఎలాంటి సడలింపులూ వర్తించవు.
● ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత.. ప్రత్యేక నంబర్‌తో సిస్టమ్ జనరేట్ చేసిన దరఖాస్తు స్లిప్‌ను అభ్యర్థులు తమ వద్ద భద్రపరుచుకోవాలి. పోస్టులో ఏ డాక్యుమెంటునూ పంపాల్సిన అవసరం లేదు.
● తాజా సమాచారం కోసం అభ్యర్థులు తరచూ ఎన్‌టీపీసీ వెబ్‌సైట్‌ను చూస్తుండాలి.
● ఎంపికైన అభ్యర్థులను ఎన్‌టీపీసీకి చెందిన స్టేషన్లు, యూనిట్లు, అనుబంధ సంస్థల్లో ఎక్కడైనా నియమించే అవకాశం ఉంటుంది. కాబట్టి దేశంలో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులే దరఖాస్తు చేయాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 08.02.2024
వెబ్‌సైట్: www.ntpc.co.in

ఎన్ఆర్ఎస్‌సీలో సైంటిస్ట్/ఇంజినీర్‌లు

నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) 41 సైంటిస్ట్/ ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా ఈ ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

1. సైంటిస్ట్/ ఇంజినీర్ 'ఎస్సీ'- అగ్రికల్చర్: 02. ఎంఈ/ ఎంటెక్ - రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్/ జియోఇన్ఫర్మాటిక్స్ పాసవ్వాలి.
2. ఫారెస్ట్రీ ఎకానమీ: 04. ఎమ్మెస్సీ - బోటనీ/ ఫారెస్ట్రీ/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి.
3. జియో ఇన్ఫర్మాటిక్స్: 07. ఎమ్మెస్సీ (జియా ఇన్ఫర్మాటిక్స్/ తత్సమాన కోర్సు) పాసవ్వాలి. లేదా ఎంఈ/ఎంటెక్ (రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్/ జియా ఇన్ఫర్మాటిక్స్/ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్) పూర్తిచేయాలి.
4. జియాలజీ: 04. ఎంఎస్సీ జియాలజీ/ అప్లైడ్ జియాలజీ/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి.
5. జియో ఫిజిక్స్: 04. ఎమ్మెస్సీ/ ఎంఎస్సీ టెక్ - జియోఫిజిక్స్/ తత్సమాన కోర్సు పాసవ్వాలి.
6. సాయిల్ సైన్స్: 04. ఎమ్మెస్సీ - సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చర్ కెమిస్ట్రీ/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి.
7. అర్బన్ స్టడీస్: 3. ఎంఈ/ఎంటెక్ - అర్బన్ ప్లానింగ్/ రీజనల్ ప్లానింగ్/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి.
8. వాటర్ రిసోర్సెస్: 7.ఎంఈ/ ఎంటెక్ - సివిల్ ఇంజినీరింగ్ (వాటర్ రిసోర్సెస్/ హైడ్రాలజీ/ సాయిల్ అండ్ వాటర్ కన్సర్వేషన్) లేదా అగ్రికల్చర్ ఇంజినీరింగ్ (వాటర్ రిసోర్సెస్/ హైడ్రాలజీ/ సాయిల్ అండ్ వాటర్ కన్సర్వేషన్)/ వాటర్ రిసోర్సెస్ ఇంజినీరింగ్ పూర్తిచేయాలి.
9. మెడికల్ ఆఫీసర్ 'ఎస్సీ': 01. ఎంబీబీఎస్, రెండేళ్ల అనుభవం ఉండాలి.
10. నర్స్-బి: 02. ఎస్ఎస్సీ, జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీలో ఫస్ట్‌క్లాస్ డిప్లొమాతోపాటు.. స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో నమోదు కావాలి.
11. లైబ్రరీ అసిస్టెంట్-ఎ: 03. డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్/ తత్సమాన పరీక్ష) మొదటి శ్రేణిలో పాసవ్వాలి.

మెడికల్ ఆఫీసర్, నర్స్-బి, లైబ్రరీ అసిస్టెంట్-ఎ పోస్టులకు గరిష్ఠ వయసు 35 ఏళ్లు. మిగతా పోస్టులకు 30 సంవత్సరాలు. ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయసులో సడలింపులు వర్తిస్తాయి.

దరఖాస్తు ఫీజు రూ.750. అన్ని కేటగిరీలకు చెందిన అభ్యర్థులూ ఈ రుసుమును చెల్లించాలి. రాత పరీక్షకు హాజరైన ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. ఇతర కేటగిరీల అభ్యర్థులకు దరఖాస్తు ఫీజును మినహాయించి రూ.500 రిఫండ్ చేస్తారు.

ఎంపిక: సైంటిస్ట్/ ఇంజినీర్ పోస్టులకు అభ్యర్థులను రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. మెడికల్ ఆఫీసర్, నర్స్-బి, లైబ్రరీ అసిస్టెంట్-ఎ పోస్టులకు ఇంటర్వ్యూ, రాత పరీక్ష + స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.
▼ సైంటిస్ట్/ ఇంజినీర్ పోస్టులకు ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.

బీటెక్ ఆధారిత రిక్రూట్‌మెంట్లకు: పార్ట్-ఎకు 60 మార్కులు, వ్యవధి 75 నిమిషాలు. ప్రశ్నకు 1 మార్కు. ప్రతి తప్పు సమాధానానికీ 0.33 మార్కు తగ్గిస్తారు. సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు.
▮ పార్ట్-బీలోని ఆప్టిట్యూడ్/ ఎబిలిటీ టెస్ట్‌లో మల్టిపుల్ ఛాయిస్ 15 ప్రశ్నలకు 20 మార్కులు. నెగెటివ్ మార్కింగ్ లేదు. వ్యవధి 30 నిమిషాలు.
▮ పార్ట్-సిలో డిస్క్రిప్టివ్ ప్రశ్నలకు 20 మార్కులు. వ్యవధి 30 నిమిషాలు. ప్రశ్నపత్రం మొత్తం 100 మార్కులకు ఉంటుంది.
▮ అభ్యర్థులు ప్రతి పార్ట్‌లోనూ, ఇంటర్వ్యూలోనూ 50 శాతం మార్కులు సాధించాలి.
▮ రిజర్వుడ్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి.

ఎంఎస్సీ ఆధారిత రిక్రూట్‌మెంట్లకు: ప్రశ్నపత్రంలో రెండు విభాగాలు మాత్రమే ఉంటాయి. పార్ట్-ఎలోని 80 ప్రశ్నలకు, 80 మార్కులు. వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నకు 1 మార్కు, ప్రతి తప్పు సమాధానానికీ 0.33 మార్కు తగ్గిస్తారు. సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు.
▮ పార్ట్-బీలోని 15 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు 20 మార్కులు. వ్యవధి 30 నిమిషాలు.
▮ అభ్యర్థులు రెండు పార్టుల్లోనూ 50 శాతం మార్కులు సాధించాలి.

లైబ్రరీ అసిస్టెంట్ పోస్టుకు: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఉంటాయి. రాత పరీక్షలో 80 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నకు 1 మార్కు. ప్రతి తప్పు సమాధానానికీ 0.33 మార్కు తగ్గిస్తారు. ఈ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను స్కిల్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు.
▼ స్కిల్ టెస్ట్‌కు 100 మార్కులు. ఇది అర్హత పరీక్ష మాత్రమే.
▼ తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌లో మాత్రమే రాత పరీక్షను నిర్వహిస్తారు.

గమనించాల్సినవి: ఇవన్నీ తాత్కాలిక పోస్టులే అయినప్పటికీ పర్మనెంట్ చేసే అవకాశం ఉంటుంది.
▼ రాత పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలను ఈమెయిల్ ఐడీకి తెలియజేస్తారు.
▼ ప్రభుత్వ ఉద్యోగం చేస్తోన్న అభ్యర్థులు 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్'ను తప్పనిసరిగా సమర్పించాలి.
▼ ఒకటికంటే ఎక్కువ దర